అనర్హత వేటు వేసే దమ్ముందా?

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలేవీ?
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్న

నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 24: కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ఎన్నికలు పెట్టాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని, ఎన్నికలు వస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వేముల స్పందించారు. గురువారం నిజామాబాద్‌లో ఈఆర్‌సీ చేపట్టిన బహిరంగ విచారణకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌తో కలిసి హాజరైన ఆయన వేముల మీడియాతో మాట్లాడారు. 'పార్టీ మారిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని మీ పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డియే డిమాండ్ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించాలి. ఈ విషయంలో స్పీకర్ ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి త్వరగా నిర్ణయం తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనపై ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా పోలీసులతో కలిసి అరాచక పాలన సాగిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 'ముఖ్యమంత్రికి దమ్ముంటే జీవన్‌రెడ్డి చేసిన డిమాండ్ మేరకు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ఎన్నికలు పెట్టాలి. ప్రజాక్షేత్రంలోకి వెళ్దాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. మీరు అనుసరిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక చర్యల మీద ప్రజలే తీర్పు చెబుతారు' అని అన్నారు.

ఫొటోలకు పోజులే తప్ప గింజ కొనలే..

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవమంటూ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ఫొటోలకు పోజులిచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్క గింజ కూడా కొనలేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. ధాన్యం సేకరణ ప్రారంభం కాలేదని, ఇప్పటికీ రైస్‌మిల్లులు కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు దిక్కులేక దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ కలిపి రైతుకు క్వింటాకు రూ.2,800 రావాల్సి ఉండగా, కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు అగ్గువకు అమ్మి నష్టపోతున్నారని తెలిపారు. గత పదేండ్లలో కేసీఆర్ ఉన్నంత కాలం రైతులు దళారులకు అమ్ముకోలేదని, కాంగ్రెస్ చేతగానితనం వల్ల ఇప్పుడు అమ్ముకోవాల్సి వస్తుందని విమర్శించారు. సన్న రకాలతోపాటు దొడ్డు రకాలకూ బోనస్ ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు.

విద్యుత్తు చార్జీల పెంపు దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి...

ప్రతిపాదనలు చాలా ఆశ్చర్యంగా, అభివృద్ధి నిరోధకంగా ఉన్నాయని తెలిపారు. చిన్న పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు ఇచ్చే కరెంట్‌కు ఒకే విధమైన రేటు కట్టడమంటే ఒకవిధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం కారణంగా రాష్ట్రం మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని, లక్షల మంది ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు కూడా ఆగమయ్యేలా చార్జీలను పెంచాలని ప్రయత్నిస్తున్నదని దుయ్యబట్టారు. ఉచిత విద్యుత్తు భారాన్ని మధ్యతరగతి, చిన్నపరిశ్రమలు, భారీ పరిశ్రమలపై వేయాలని ఆలోచిస్తున్నదని, తద్వారా మొత్తం రాష్ట్ర అభివృద్ధి కుంటుపడే ప్రమాదముందని హెచ్చరించారు. డిస్కంలు ప్రతిపాదించిన 9 ప్రతిపాదనలను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారం అవుతుందన్న విమర్శలకు.. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంట్ ఇచ్చి అవన్నీ తప్పుడు ఆరోపణలని నిరూపించారని గుర్తుచేశారు. రైతాంగానికి, పరిశ్రమలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేశామని, రాష్ట్రం ఏర్పడినప్పుడు 7 వేల మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, బీఆర్‌ఎస్ నేతలు బహిరంగ విచారణకు హాజరయ్యారు.

పార్టీ ఫిరాయింపుల కేసు మరోసారి వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన శాసనసభ్యులపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ హైకోర్టులో మరోసారి వాయిదా పడింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట గురువారం పిటిషన్లు విచారణకు వచ్చాయి. వెంటనే ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి కల్పించుకొని వాయిదా వేయాలని కోరారు. వెంటనే పిటిషనర్ల తరపు న్యాయవాది రామచందర్‌రావు తీవ్ర అభ్యంతరం చెప్పా రు. దీంతో విచారణను నవంబర్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

పండుగకు ప్రత్యేక రైళ్ళు

దుర్గాపూజా, దీపావళి మరియు ఛత్‌పూజా కొరకు అదనపు రైళ్ళు

820 సర్వీసులు



స్పెషల్ ట్రెయిన్ నం.	స్టేషన్ నుండి	బయలుదేరు సమయం	స్టేషన్ వరకు	చేరు సమయం	ఫ్రీక్వెన్సీ/రోజు	కాల వ్యవధి
07030	సికింద్రాబాద్	16.35	అగర్తలా	03.10	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07029	అగర్తల	06.10	సికింద్రాబాద్	16.15	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07115	హైదరాబాద్	20.20	జైపూర్	05.25	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07116	జైపూర్	15.20	హైదరాబాద్	03.00	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07053	కాచిగూడ	21.30	లాల్‌ఘర్	13.35	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07054	లాల్‌ఘర్	19.45	కాచిగూడ	09.40	వీక్లీ/మంగళ	29.10.24 to 03.12.24
07055	కాచిగూడ	15.15	హిసార్	11.15	వీక్లీ/గురు	31.10.24 to 28.11.24
07056	హిసార్	12.35	కాచిగూడ	07.30	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
02575	హైదరాబాద్	21.05	గోరఖ్‌పూర్	06.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
02576	గోరఖ్‌పూర్	08.30	హైదరాబాద్	16.20	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07651	జల్నా	23.30	ఛప్రా	05.30	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07652	ఛప్రా	22.15	జల్నా	04.00	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07637	తిరుపతి	05.30	సాయినగర్ షిర్డీ	10.45	వీక్లీ/ఆది	27.10.24 to 24.11.24
07638	సాయినగర్ షిర్డీ	19.35	తిరుపతి	23.55	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07695	సికింద్రాబాద్	21.10	రామనాథపురం	23.45	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07696	రామనాథపురం	09.50	సికింద్రాబాద్	12.50	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07191	కాచిగూడ	20.30	మదురై	01.20	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07192	మధురై	05.30	కాచిగూడ	07.05	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07189	నాందేడ్	14.20	ఎరోడ్	14.00	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07190	ఎరోడ్	05.15	నాందేడ్	07.30	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07435	కాచిగూడ	19.45	నాగర్‌కోయిల్ జంక్షన్	22.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07436	నాగర్‌కోయిల్ జంక్షన్	00.30	కాచిగూడ	06.30	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07193	సికింద్రాబాద్	18.40	కొల్లం	23.55	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07194	కొల్లాం	02.30	సికింద్రాబాద్	09.40	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07051	హైదరాబాద్	20.35	రాక్సాల్	13.30	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07052	రాక్సాల్	08.30	సికింద్రాబాద్	04.50	వీక్లీ/మంగళ	29.10.24 to 03.12.24
07007	సికింద్రాబాద్	15.15	రాక్సాల్	05.55	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07008	రాక్సాల్	19.15	సికింద్రాబాద్	10.00	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07005	సికింద్రాబాద్	22.00	రాక్సాల్	16.50	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07006	రాక్సాల్	03.15	సికింద్రాబాద్	19.40	వీక్లీ/గురు	31.10.24 to 28.11.24
07021	సికింద్రాబాద్	08.45	దానాపూర్	16.50	వీక్లీ/గురు	31.10.24 to 28.11.24
07022	దానాపూర్	22.30	సికింద్రాబాద్	09.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07647	సికింద్రాబాద్	21.00	దానాపూర్	05.50	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07648	దానాపూర్	08.00	సికింద్రాబాద్	19.00	వీక్లీ/సోమ	28.10.24 to 02.12.24
07419	సికింద్రాబాద్	15.15	దానాపూర్	23.15	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07420	దానాపూర్	14.00	సికింద్రాబాద్	23.50	వీక్లీ/సోమ	28.10.24 to 02.12.24
07221	సికింద్రాబాద్	06.45	సంత్రాగచ్చి	10.25	వీక్లీ/మంగళ, శని	26.10.24 to 30.11.24
07222	సంత్రాగచ్చి	12.20	సికింద్రాబాద్	15.00	వీక్లీ/బుధ, ఆది	27.10.24 to 01.12.24
07223	సికింద్రాబాద్	07.05	సంత్రాగచ్చి	10.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07224	సంత్రాగచ్చి	12.20	సికింద్రాబాద్	14.45	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07225	సికింద్రాబాద్	04.30	షాలిమార్	06.05	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07226	షాలిమార్	04.30	సికింద్రాబాద్	06.05	వీక్లీ/మంగళ	29.10.24 to 26.11.24
07031	సికింద్రాబాద్	20.45	నిజాముద్దీన్	02.00	వీక్లీ/ఆది	27.10.24 to 10.11.24
07032	నిజాముద్దీన్	20.45	సికింద్రాబాద్	02.00	వీక్లీ/మంగళ	29.10.24 to 12.11.24
07165	హైదరాబాద్	20.10	కటక్	17.45	వీక్లీ/మంగళ	29.10.24 to 26.11.24
07166	కటక్	22.30	హైదరాబాద్	21.00	వీక్లీ/బుధ	30.10.24 to 27.11.24
07442	తిరుపతి	17.10	శ్రీకాకుళం	12.15	వీక్లీ/ఆది	27.10.24 to 10.11.24
07443	శ్రీకాకుళం	15.00	తిరుపతి	08.20	వీక్లీ/సోమ	28.10.24 to 11.11.24
07431	నాందేడ్	15.25	బ్రహ్మపూర్	14.45	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07432	బ్రహ్మపూర్	16.45	నాందేడ్	15.45	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07027	సికింద్రాబాద్	20.15	బ్రహ్మపూర్	14.45	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07028	బ్రహ్మపూర్	16.45	సికింద్రాబాద్	11.35	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07097	సికింద్రాబాద్	16.35	విశాఖపట్నం	06.30	వీక్లీ/ఆది	27.10.24 to 24.11.24
07098	విశాఖపట్నం	19.50	సికింద్రాబాద్	11.15	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07487	సికింద్రాబాద్	19.40	శ్రీకాకుళం రోడ్	12.00	వీక్లీ/బుధ	30.10.24 to 06.11.24
07488	శ్రీకాకుళం రోడ్	17.00	సికింద్రాబాద్	09.50	వీక్లీ/గురు	31.10.24 to 07.11.24
07625	నాందేడ్	23.00	పన్వేల్	13.25	సోమ,బుధ	28.10.24 to 27.11.24
07626	పన్వేల్	4.30	నాందేడ్	4.30	వీక్లీ/మంగళ,గురు	29.10.24 to 28.11.24
07153	నరసపూర్	15.50	బెంగుళూరు	09.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 22.11.24
07154	బెంగుళూరు	10.50	నరసాపూర్	06.00	వీక్లీ/శని	26.10.24 to 23.11.24
07195	కాజీపేట	15.00	ముంబై దాదర్	13.25	వీక్లీ/బుధ	30.10.24 to 27.10.24
07196	ముంబయి దాదర్	15.25	కాజీపేట్	16.00	వీక్లీ/గురు	31.10.24 to 28.10.24
07197	కాజీపేట	11.30	ముంబై దాదర్	13.25	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07198	ముంబయి దాదర్	15.25	కాజీపేట్	21.30	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07003	సికింద్రాబాద్	10.00	పాట్నా జంక్షన్	19.00	వీక్లీ/శని	26.10.24 to 09.11.24
07004	పాట్నా జంక్షన్	21.20	సికింద్రాబాద్	08.30	వీక్లీ/సోమ	28.10.24 to 11.11.24
07649	మౌలాలి	16.45	ముజఫర్‌పూర్ జంక్షన్	02.30	వీక్లీ/సోమ	28.10.24 to 11.11.24
07650	ముజఫర్‌పూర్ జంక్షన్	04.50	లింగంపల్లి	17.00	వీక్లీ/బుధ	30.10.24 to 13.11.24
07069	సనత్‌నగర్	06.20	సంత్రాగచి జంక్షన్	12.20	వీక్లీ/బుధ	30.10.24 to 06.11.24
07070	సంత్రాగచి జంక్షన్	17.25	సనత్‌నగర్	23.50	వీక్లీ/గురు	31.10.24 to 07.11.24
07605	తిరుపతి	12.30	అకోలా జంక్షన్	12.15	వీక్లీ/శుక్ర	25.10.24 to 29.11.24
07606	అకోలా జంక్షన్	08.20	తిరుపతి	06.25	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07609	పూర్ణా జంక్షన్	10.25	తిరుపతి	10.45	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07610	తిరుపతి	16.00	పూర్ణా జంక్షన్	14.30	వీక్లీ/మంగళ	29.10.24 to 26.11.24
07445	కాకినాడ జంక్షన్	21.10	లింగంపల్లి	07.30	సోమ,బుధ,శుక్ర	25.10.24 to 29.11.24
07446	లింగంపల్లి	19.00	కాకినాడ జంక్షన్	06.10	మంగళ,గురు,శని	26.10.24 to 30.11.24
07481	తిరుపతి	21.10	సికింద్రాబాద్	09.30	వీక్లీ/ఆది	27.10.24 to 24.11.24
07482	సికింద్రాబాద్	16.15	తిరుపతి	05.20	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07631	హైదరాబాద్	23.15	నరసాపూర్	08.35	వీక్లీ/శని	26.10.24 to 30.11.24
07632	నరసాపూర్	20.00	హైదరాబాద్	08.30	వీక్లీ/ఆది	27.10.24 to 01.12.24
07653	కాచిగూడ	22.30	తిరుపతి	10.10	వీక్లీ/గురు	31.10.24 to14.11.24
07654	తిరుపతి	20.05	కాచిగూడ	09.30	వీక్లీ/శుక్ర	25.10.24 to 15.11.24
07517	సికింద్రాబాద్	17.00	నాగర్‌సోల్	08.00	వీక్లీ/బుధ	30.10.24 to 06.11.24
07518	నాగర్‌సోల్	22.00	సికింద్రాబాద్	10.50	వీక్లీ/గురు	31.10.24 to 07.11.24
07121	తిరుపతి	22.20	మచిలీపట్నం	07.30	వీక్లీ/ఆది	27.10.24 to 24.11.24
07122	మచిలీపట్నం	17.40	తిరుపతి	03.20	వీక్లీ/సోమ	28.10.24 to 25.11.24
07187	కాకినాడ జంక్షన్	18.30	సికింద్రాబాద్	06.00	వీక్లీ/సోమ	28.10.24 to 04.11.24
07188	సికింద్రాబాద్	08.00	కాకినాడ జంక్షన్	18.45	వీక్లీ/మంగళ	29.10.24 to 05.11.24
07489	సికింద్రాబాద్	22.15	తిరుపతి	10.10	వీక్లీ/శని	26.10.24 to 09.11.24
07490	తిరుపతి	15.00	సికింద్రాబాద్	04.00	వీక్లీ/మంగళ	29.10.24 to 12.11.24
07041	సికింద్రాబాద్	17.50	తిరుపతి	08.45	శుక్ర,బుధ	25.10.24 to 15.11.24
07042	తిరుపతి	19.50	సికింద్రాబాద్	09.40	గురు,శని	26.10.24 to 16.11.24
07621	జల్నా	19:10	తిరుపతి	18:30	వీక్లీ/ఆది	27.10.24 to 03.11.24
07622	తిరుపతి	21:10	జల్నా	19:00	వీక్లీ/సోమ	28.10.24 to 04.11.24

A1377PUB1077

దక్షిణ మధ్య రైల్వే

www.scr.indianrailways.gov.in South Central Railway-S.C.R @SCRailwayIndia scrailwayindia @scrailwayindia SouthCentralRailway

ఏక్‌పోలీస్ వ్యవస్థపై కమిటీ వేయండి

- సీఎంకు బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్పీ సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఏక్ పోలీస్ వ్యవస్థపై తక్షణం కమిటీ వేయాలని, సస్పెండ్ చేసిన బె టాలియన్ కానిస్టేబుళ్లను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళనలు చేస్తున్న పోలీసుల కుటుంబసభ్యులను పోలీసులే ఈడ్చి పడేస్తున్న వైనాన్ని ఆయన ఎక్స్ వేదికగా ఖండించారు. 'తమ భర్తలకు, కుటుంబాలకు న్యాయం కోసం పోరాడుతున్న కానిస్టేబుల్ భార్యపై యూనిఫాంలో ఉన్న కానిస్టేబుల్ చేయిచేసుకునే స్థాయికి పోలీసు డిపార్ట్‌మెంట్‌ను దిగజార్చారు రేవంత్ రెడ్డి గారు. తమరు నిజంగా చరిత్రలో నిలిచిపోతారు. టీజీఎస్పీలో కొత్తగా ప్రవేశపెట్టిన 'పర్మిషన్ విధానాన్ని' రద్దు చేయండి. ఏక్ పోలీసు వ్యవస్థపై కమిటీని ఏర్పా టు చేయండి. అన్ని విభాగాలను ఒకేలా చూడండి. పోలీసు లు రోబోలు కాదు.. మనుషులు అనేది గుర్తించండి' అం టూ ఆర్‌ఎస్పీ ట్వీట్ చేశారు.

పత్తి రైతులను ఆదుకోండి

- అన్నదాతకు నష్టం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో బోనస్ ఇప్పించాలి
- గవర్నర్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వినతి

సూర్యాపేటలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్ర రైతాంగం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నది. ముఖ్యంగా పత్తి రైతులు దారుణ పరిస్థితుల్లో ఉన్నారు. తెలంగాణ పత్తి రైతుల విషయంలో కేంద్రప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో వరి పండించే రైతులకు తీవ్రనష్టం కలిగించేలా ఉన్నది. పత్తి, వరి రైతులను ఆదుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడండి' అని గవర్నర్ జిష్ణుదేవ్ శర్మను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోరారు. గురువారం సూర్యాపేటకు వచ్చిన గవర్నర్‌ను కలెక్టరేట్‌లో జగదీశ్‌రెడ్డి కలిసి రైతుల సమస్యలను వివరించి, వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పత్తి చేతికి వస్తుండటంతో వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని తెలిపారు. వరదల్లో నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. అదే సమయంలో పత్తికి సంబంధించి రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తున్నదని పేర్కొన్నారు. వాస్తవానికి గుజరాత్‌లో పండించే పత్తి కంటే తెలంగాణలో పండించే పత్తి నాణ్యమైందని అనేక సందర్భాల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించినట్టు గుర్తుచేశారు. గుజరాత్‌లో మాదిరి తెలంగాణ రైతాంగానికి క్వింటా పత్తి రూ.8,257 లెక్కన మద్దతు ధరను ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తా నన్న రూ.475 బోనస్‌ను అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది అకాల వర్షాలతో సరైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం అందించాలని కోరారు. ఇప్పటివరకు సీసీఐ కేంద్రాలను ప్రారంభించలేదని, అక్కడక్కడా ఒకటి, రెండు కేంద్రాలు తెరిచినప్పటికీ వచ్చిన పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉన్నదని కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు. దీంతో రైతులు క్వింటాలు పత్తిని 5వేలకు దళారులకు అమ్ముకొని దోపిడీకి గురవుతున్నారన్నారు. వడ్ల కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు విధివిధానాలు సరిగ్గా లేవని తెలిపారు. రైతాంగాన్ని ఆదుకోవాలని గవర్నర్‌కు మెమొరాండం అందజేసినట్టు వెల్లడించారు.

ఆందోళన చేస్తున్న పోలీస్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కేటీఆర్

పోలీసు కుటుంబాలకు కేటీఆర్ మద్దతు

- ఒకే పోలీస్ విధానం ఉండాలని డిమాండ్
- 44వ జాతీయ రహదారిపై రాస్తారోకో
- మద్దతు ప్రకటించిన మాజీ మంత్రి కేటీఆర్

డిచ్‌పల్లి, అక్టోబర్ 24: ఒకే రాష్ట్రం-ఒకే పోలీసు వ్యవస్థ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీజీఎస్పీ ఏడో బెటాలియన్‌కు చెందిన పోలీసు కుటుంబాలు రోడ్డెక్కాయి. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి శివారులోని ఏడో బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్ల భార్యలు, పిల్లలు గురువారం 44వ జాతీయ రహదారిపై బైఠాయించారు. పోలీసు ఉద్యోగమంటే గడ్డి తీయడం, రాళ్లు ఎత్తడమేనా అని ప్రశ్నించారు. బెటాలియన్‌లో పని చేసే తమ భర్తలు వెట్టిచాకిరీ చేస్తున్నారని, నెలలో 4 రోజులు మాత్రమే ఇంటికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో పిల్లలు తమ తండ్రిని కూడా గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుళ్లతో బెటాలియన్‌లో గడ్డి తీయిస్తున్నారని, రాళ్లు మోయిస్తున్నారని తెలిపారు. బెటాలియన్ పోలీసులకు ఐదేండ్లు ఒకే దగ్గర పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నెలలకొకసారి పోస్టింగ్‌లు మార్చడంతో పిల్లల చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాపోయారు. సెలవుల విధానం మార్చాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తా..

పోలీసు కుటుంబాల ఆందోళనకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న ఆయన బెటాలియన్ వద్ద పోలీసు కుటుంబాలు ధర్నా చేస్తున్న విషయం తెలిసి తన వాహనం దిగి వచ్చి సంఘీభావం ప్రకటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బెటాలియన్ సిబ్బంది సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆందోళన చేస్తున్న పోలీసు కుటుంబాలకు నచ్చజెప్పేందుకు బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ ఎంఐ సురేశ్ ఇతర అధికారులు ప్రయత్నించినా శాంతించక పోవడంతో మహిళలను బలవంతంగా తీసుకెళ్లి వాహనాల్లో తరలించారు.

రాహుల్ ఆలోచనలకు విరుద్ధంగా ఫిరాయింపులు

- సంజయ్ చేరికను సీఎం రేవంత్‌రెడ్డే ప్రకటించారు
- పోచారంను చేర్చుకుని సలహాదారు పదవి ఇచ్చారు
- పార్టీని నమ్ముకున్న నాలాంటి వారికిది అవమానం
- సోనియా, రాహుల్, ఖర్గేకి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధిష్ఠానానికి లేఖ రాశారు. పార్టీలోని ఈ పరిణామాలను తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు. తన అనుచరుడి హత్యతో ఆవేదనకు గురైన జీవన్‌రెడ్డి పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, అధిష్ఠానంలోని ఇతర పెద్దలకు లేఖ రాశారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతుంటే తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని ఆ లేఖలో పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించడాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నట్టు చెప్పారు. దశాబ్దాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన మారు గంగారెడ్డిని ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కిరాతకంగా హత్య చేయడం కాంగ్రెస్ కార్యకర్తలను ఆందోళనకు గురిచేసిందని పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని పార్టీలో చేర్చుకోవడమే కాకుండా సలహాదారు పదవి కూడా ఇచ్చారని పేర్కొన్నారు.

మెదక్‌కు రేవంత్ అన్యాయం: పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ) : మెదక్‌కు సీఎం రేవంత్‌రెడ్డి తీరని అన్యాయం చేశారని మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఆమె 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. మెదక్‌కు వైద్య కళాశాల మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. వైద్య కళాశాల కోసం రూ.180 కోట్లు మంజూరు చేస్తూ 100 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య కళాశాలను 100 సీట్ల నుంచి 50 సీట్లకు కుదించిందని ఆమె మండిపడ్డారు.

పోలీసులా? కూలీలా?

మొదటిపేజీ తరువాయి...

ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టకూటి కోసం పోలీసు ఉద్యోగంలో చేరిన తమ భర్తలతో ఉన్నతాధికారులు వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. తమ కుటుంబాల సభ్యులు అనారోగ్యం పాలైనా కనీసం సెలవులు కూడా మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకన్నా సెలవులుంటాయని, పోలీసులు మనుషులు కాదా? అంటూ ప్రశ్నించారు. టీజీఎస్పీ కానిస్టేబుళ్ల లీవ్ మాన్యువల్ ప్రకారం తమ భర్తలు నెలకోసారి ఇంటికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యా పిల్లల్ని, తల్లిదండ్రులను చూసుకోకుండా ఇష్టం వచ్చినట్టు, విరామం లేకుండా డ్యూటీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మాదిరి విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలని, తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో ఆకస్మిక బదిలీలు లేకుండా ఐదేళ్లపాటు ఒకే దగ్గర పనిచేసేలా పోస్టింగ్‌లు ఇవ్వాలని, సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగా బెటాలియన్ పోలీసులకు విధులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిరిసిల్లలో డీఎస్పీ చంద్రశేఖర్ వారికి ఎంత నచ్చజెప్పినా శాంతించలేదు. దీంతో ధర్నా చేస్తున్న పోలీసు కుటుంబాల సభ్యులను స్థానిక పోలీసులు సర్దాపూర్‌లోని బెటాలియన్‌కు తరలించారు. ఎర్రవల్లి మండలంలోని జాతీయరహదారిపై ధర్నా కారణంగా మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జాం అయ్యింది.

పోలీసుల జీవితాలతో ఆటలా?

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): పోలీసుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతున్నదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల భార్యలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం పంతానికి పోతున్నదని ఎక్స్ వేదికగా పోస్టుచేశారు. 'మొన్న నల్లగొండ, నిన్న వరంగల్, నేడు సిరిసిల్ల, డిచ్‌పల్లి పోలీస్ బెటాలియన్లలో ఆందోళన చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ భార్యల ఆవేదన అరణ్య రోదనేనా? మూడు రోజులుగా వివిధ బెటాలియన్లలో పోలీస్ కానిస్టేబుళ్ల భార్యలు చేస్తున్న ఆందోళన ప్రభుత్వానికి పట్టదా? పోలీసు విధులు కాకుండా కూలి పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారంటూ 17వ బెటాలియన్ పోలీసు భార్యలు ఆందోళనకు దిగటం ప్రభుత్వానికి సిగ్గుచేటు. భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేస్తారా? ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఏక్‌పోలీస్ నినాదం ఏమైంది? ప్రభుత్వ వైఖరిని మార్చుకొని ఆడబిడ్డల గోడు పరిష్కరించండి' అంటూ తెలంగాణ సీఎం, తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

ప్రొఫార్మా 10-01

బహిరంగ ప్రకటన

దిగువ సూచించిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలను వినియోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది:

విషయం: విజయవాడ సెక్షన్: కాజీపేట– విజయవాడ సెక్షన్ మధ్య కొత్త బిజి మూడవ లైన్ నిర్మాణం– ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు కి.మీ. 513.330 నుండి కి.మీ. 524.240 వరకు బోనకలు (BKL) మరియు మోటుమర్రి (MTMI) స్టేషన్ల మధ్య కొత్త బిజి మూడవ లైన్ ప్రారంభం.

దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు కి.మీ. 513.330 నుండి కి.మీ. 524.240 వరకు బోనకలు (BKL) నుండి మోటుమర్రి (MTMI) స్టేషన్ల వరకు Loc.513/C2 (Km/Ch:513/54.40 నుండి Loc.521/C5 (Km/Ch: 524/227.60) వరకు పై సెక్షన్‌లోని 25000 వోల్ట్, 50 HZ, A.C. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో **31-10-2024న లేదా ఆ తర్వాత** విద్యుత్ సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా సదరు ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్నట్టుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో పని చేయరాదు లేదా సమీపించరాదు.

ప్రొఫార్మా 10-02

ac 25kV ట్రాక్షన్ ప్రారంభం

"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దిగువ సూచించిన సెక్షన్‌లో 25KV AC ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది:

సెక్షన్: కాజీపేట– విజయవాడ సెక్షన్ మధ్య కొత్త బిజి మూడవ లైన్ నిర్మాణం– దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు కి.మీ. 513.330 నుండి కి.మీ. 524.240 వరకు బోనకలు (BKL) మరియు మోటుమర్రి (MTMI) స్టేషన్ల మధ్య కొత్త బిజి మూడవ లైన్ ప్రారంభంకు సంబంధించి.

లైవ్ ట్రాక్షన్ వైర్ (కాంట్రాక్ట్ వైర్) ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం **రోడ్ లెవల్‌కు ఎగువన 4.78m స్పష్టమైన గరిష్ఠ ఎత్తుతో అన్ని లెవల్ క్రాసింగ్స్ వద్ద హైట్‌గేజ్‌లు స్థాపించబడినవి.** ఇది లెవల్ క్రాసింగ్ వద్ద రైల్ లెవెల్‌కు ఎగువన కనీసం 5.5m ఎత్తులో ఉంటాయి, లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించరాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది. అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్‌తో వెళ్లు వాహనములకు సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:

i) హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
ii) వాహనములపై తీసుకెళ్లు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చును.
iii) కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చును మరియు ప్రాణాంతకం కావచ్చును.

డిప్యూటి చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ కన్‌స్ట్రక్షన్/విజయవాడ

A1383 PUB/1083